జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 102 | శుక్రవారం 5 సెప్టెంబరు – 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

# రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ

**2027 డిసెంబరు తొమ్మిదినాటికి పూర్తి కావాలి.. నిపుణుల సేవలు వాడుకోండి గతంలో జరిగిన తప్పులు పునరావృతం కావొద్దు.. సమీక్షలో సీఎం రేవంత్**



హైదరాబాద్, సెప్టెంబరు 4 (సందేశం టైమ్స్) : శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ తవ్వకాన్ని 2027 డిసెంబరు 9వ తేదీకల్లా పూర్తి చేయాలని , అదే రోజున తెలంగాణ ప్రజలకు అంకితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పనులు ఒక్కరోజు కూడా ఆలస్యం కావడానికి వీల్లేదని నిర్దేశించారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం నివాసంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పునరుద్ధణ చేపట్టిన తర్వాత ఒక్కరోజు కూడా పనులు ఆలస్యం కారాదని నిర్దేశించారు. ఈ ప్రాజెక్టు కేవలం ఫ్లోరోసిస్ పీడిత నల్గొండ జిల్లాకే కాకుండా యావత్ తెలంగాణకు అత్యంత కీలకమని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీతో నీరు అందే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం నుంచి అక్కపల్లి రిజర్వాయర్ దాకా ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కావాలన్నారు. "టన్నెల్ తవ్వకాన్ని ఇన్‌లెట్ (శ్రీశైలం) నుంచి టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) ద్వారా కాకుండా టన్నెలింగ్ బ్లాస్టింగ్ మెథడ్‌తో చేపట్టాలి. ఇందుకు అవసరమైన అనుమతులు సాధించాలి. సొరంగం తవ్వకానికి నిర్మాణ సంస్థ జేపీ అసోసియేట్స్ సర్వ సన్నద్ధంగా ఉండాలి. సింగరేణి నిపుణుల సేవలనూ వినియోగించుకోవాలి. టన్నెల్ తవ్వకానికి, నిరంతరం సీపేజీ నీటిని బయటికి తరలించడానికి విద్యుత్ సరఫరా చేయాలి.

మిగతా 3లో...

# జీఎస్టీ భేటీలో హైడ్రామా



**● పన్ను తగ్గింపుపై 4 రాష్ట్రాల అభ్యంతరం ● తమకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ ● రాత్రి 7 గంటలకే ముగియాల్సిన భేటీ ● రెండు రాష్ట్రాల అభ్యంతరాలతో 9.30 వరకు కొనసాగిన వైనం ● ఓటింగ్‌కు వెళ్దామన్న మరో రాష్ట్ర మంత్రి ● అంగీకరించిన ఆర్థిక మంత్రి నిర్మల ● బెంగాల్ మంత్రి జోక్యంతో సద్దుమణిగిన వివాదం.. ఈ క్రమంలోనే ప్రకటన జాప్యం**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4(సందేశం టైమ్స్) : దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమల్లోకి వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత భారీ సంస్కరణలు తీసుకొచ్చారు. అయితే, బుధవారం ఢిల్లీలో జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో హైడ్రామా చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. జీఎస్టీ మండలి భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల మీడియాతో మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు చెప్పారు. కానీ, జీఎస్టీ తగ్గింపు వల్ల తమకు భారీగా నష్టం వాటిల్లుతుందని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయంపై బెంగాల్ కాస్త గట్టిగానే నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది. వాస్తవానికి బుధవారం రాత్రి 7 గంటలకే జీఎస్టీ మండలి భేటీ ముగియాల్సి ఉంది.

# కేంద్రమంత్రుల్లో 40% మందిపై క్రిమినల్ కేసులు



**రాష్ట్రాల్లో 47% మందిపై నేరాభియోగాలు
కొందరిపై హత్య, హత్యాయత్నం, అపహరణ వంటి తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలు
బిలియనీర్ మంత్రుల జాబితా టాప్ టెన్‌లో ఆరుగురు తెలుగువాళ్లే
ఏడీఆర్ నివేదికలో వెల్లడి**

3లో

# ఇక్ఫాయి కళాశాల వద్ద గంజాయి కలకలం

3లో

**8 మంది విద్యార్థుల అరెస్టు
300 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్లు స్వాధీనం**

# 5 వేల కోట్లు ఇవ్వండి



3లో

**జాతీయ విపత్తుగా పరిగణించి ఆదుకోండి భారీ వర్షాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5018.72 కోట్లు గత, ప్రస్తుత సాయం 16,732 కోట్లు అందించండి. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఆర్థికసాయం ఇవ్వండి గిరిజన ప్రాంతాలకు నిధులు మంజూరు చేయండి. కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మల, పెమ్మసానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల విజ్ఞప్తులు కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపుతామన్న షా**

# సంతోష్‌రావు, పోలీసు అధికారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**పోలీసులకు నేరెళ్ల బాధితుడు కోల హరీశ్ ఫిర్యాదు**



తంగళ్లపల్లి, సెప్టెంబరు 4 (సందేశం టైమ్స్) : బీఆర్ఎస్ నేత, రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావు, ఐపీఎస్ అధికారి విశ్వజిత్ కంపాటి, సీఐ రవీందర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నేరెళ్ల బాధితుడు కోల హరీశ్ డిమాండ్ చేశాడు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. నేరెళ్ల సంఘటన సంతోష్‌రావు ప్రమేయంతో జరిగిందని కల్వకుంట్ల కవిత ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన నేపథ్యంలో, గతంలో కోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా వారిపై ఈమేరకు ఫిర్యాదు చేశానని చెప్పాడు.

మిగతా 3లో...

# 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్'గా తెలంగాణ



**'ఏఐ' ఆర్అండ్‌డీ సెంటర్ ఏర్పాటు చేయండి డీప్-టెక్, ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టండి యూఏఈ ప్రభుత్వాన్ని కోరిన మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్, సెప్టెంబరు 4 (సందేశం టైమ్స్) : తెలంగాణను 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్'గా మార్చాలన్న తమ ప్రభుత్వ లక్ష్య సాధనలో యూ ఏఈ భాగస్వామ్యం కావాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. యూఏఈ పర్యటనలో భాగంగా ఆ దేశ ఏఐ, డిజిటల్ ఎకానమీ అండ్ రిమోట్ వర్క్ అప్లికేషన్స్ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాతో గురువారం శ్రీధర్ బాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో తెలంగాణ భాగస్వామ్యంతో 'ఏఐ' ఆర్అండ్ డీ సెంటర్ ను ప్రారంభించేందుకు ముందుకురావాలని మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాను ఆహ్వానించారు.

# దుర్గ భవాని యూత్ కీ ఆర్థిక సహాయం అందజేసిన మహమ్మద్ జహంగీర్ బాషా



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4ఆగస్టు సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ పరిధిలో ని తలవెల్మ గ్రామానికి చెందిన మహ్మద్ జహంగీర్ బాషా కుల మతాలకు అతీతంగా తనకు తోచినంత ఆర్థిక సహాయం దుర్గ భవాని యూత్ వాళు దుర్గమ్మ గుడిలో ఏర్పాటుచేసిన గణనాథునికి నిమజ్జన నిమిత్తం ముదిరాజ్ సంఘం సభ్యుడు అయిన నాయికోటి రమేష్ కీ ఆర్థిక సహాయం అందజేశాడు. మహ్మద్ జహంగీర్ బాషా గణపతి పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. తనకు ప్రతేక శుభాకాంక్షలు భవాని యూత్ సభ్యులందరూతెలియజేశారు

# నర్సాపూర్ గర్భిణీ మహిళలకు రాజన్న మాతృదేవోభవ కానుక





సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి ( సెప్టెంబర్ 04)నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో గర్భిణీ మహిళలకు ప్రోటీన్ పౌడర్ మరియు ఐరన్ టానిక్ కిట్లను ఉచితంగా పంపిణీ చేసే “మాతృదేవోభవ” కార్యక్రమాన్ని మాసాయిపేట, వెల్దుర్తి మండలంలో ప్రారంభించారు. తల్లి గర్భాశయంలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 2,000 కిట్లు పంపిణీ చేయగా, ప్రతి సంవత్సరం 10,000 ప్రోటీన్ కిట్లను పేద మరియు మధ్యతరగతి గర్భిణీ స్త్రీలకు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం అని, పోషకాహారం లోపం వల్ల కలిగే సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రయత్నం కొనసాగుతుందనిపేర్కొన్నారు.

# తార అధ్యాపకుడికి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4ఆగస్టుసంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో జీవశాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ సదయకుమార్ కు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.డాక్టర్ సదయ కుమార్ డిగ్రీ స్థాయిలో విద్యార్థులకు బోధనలో ఆధునిక పద్ధతులను అనుసరించినందుకు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను సామాజిక సేవలో వివిధ కార్యక్రమాలలో భాగస్వాములుగా చేసినందుకు ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అవార్డు లభించిందని తెలిపినారు. తమ కళాశాల అధ్యాపకుడికి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ, వైస్ ప్రిన్సిపల్స్, కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు సంతోషాన్నివ్యక్తపరిచడు



# విఘ్నేశ్వరునికి ఘనంగా వీడుకోలు




సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జిసెప్టెంబర్ 4 ఈరోజు నారాయణఖేడ్ డిపోలో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణేషుని నిమజ్జనానికి బయలుదేరడం జరిగింది.డిపో మేనేజర్ మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రతిరోజు తొమ్మిది రోజులపాటు రోజు డిపో వారు ఆధ్వర్యంలో రోజు రాత్రి అన్నదానం చేయడం జరిగింది డిపో ఉద్యోగులందరు విఘ్నేశ్వరుని నిమజ్జనానికి పంపించడంజరిగింది.

# గౌతపూర్ లోని హంస చెరువు అలుగుతూము,నీరుపోవడానికి వెంటనే కాల్వ ఏర్పాటు చేయాలి

## హంస చెరువును గాలికి వదిలేసిన అధికారులు

## తక్షణమే హంస చెరువుకు మరమ్మతులు చేపట్టి ఉపయోగంలోకి తేవాలి

## సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు జి సాయిలు





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4ఆగస్టు సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలంలోని గౌతపూర్ గ్రామంలో హంస చెరువుకు తూముకు మరియు అలుగునీరు పోవడానికి కాలువ నిర్మాణం చేపట్టడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు అన్నారు ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి చెరువు అలుగు వద్దకు పర్యటన చేసి మాట్లాడడం జరిగింది చెరువు తూము ద్వారా వచ్చే నేరుకు సరైన రీతిలో కాలువ నిర్మాణం చేపట్టక పత్తి చేలలో నీరు పారి వేలే ఎకరాల్లో పడి నష్టం జరిగిందని కాల్వ నిర్మాణం ఉంటే ఇరిగి నష్టం జరిగేది కాదని అన్నారు ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు సంఘం నష్టపోవాల్సి వచ్చిందని నష్టపోయిన రైతన్న వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు తద్వారా చెరువు నీరు నిరుపయోగ కరంగా ఎక్కడికి అక్కడ పోతున్నాయని సరైన ప్రణాళిక వేసి కాల్వనిర్మానం చేపడితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు వాపోయారు తక్షణమే కాలునిర్మానికి మరమ్మత్తులు చేపట్టి రైతన్న ఆదుకోవాలని అకాల వర్షాలతో పాటు అధికారం నిర్లక్ష్యంతో రైతుల పరిస్థితి గోరంగా ఉందని తక్షణమే ప్రణాళిక చేసి నిర్మాణం చేపట్టాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నర్సింలు సిపిఎం అందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్ నాయకులు నరేందర్ గౌడ్ మహేష్ భీమయ్య, పవన్ కుమార్ రైతులు తదితరులుపాల్గొన్నారు

# సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం



సందేశంటైమ్స్ : పుల్కల్ మండలం ప్రతినిధి 4సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లాపుల్కల్ మండల్ పెద్దారెడ్డిపేట్ గ్రామంలో సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో గురువారం రోజు వినాయకుని నిమర్జన ఊరేగింపు నిర్వహించడం జరిగింది. తొమ్మిది రోజులు భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించారు. గణేష్ యొక్క నిమర్జనం ఊరేగింపు కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. చిన్నారులు ఆటపాటలతో సంతోషంగా వినాయకుని యొక్క నిమర్జన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సాయి గణేష్ ఆధ్వర్యంలో వినాయకుని యొక్క నిమర్జన ఎలాంటి ఆటంకాలు జరగకుండా యూత్ సభ్యులు ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఎన్.రమేష్, పి. నాగరాజు, కే. రమేష్, మహేష్, పి. ఈశ్వర్, చింటు, పి. పవన్ కళ్యాణ్, నరేష్, మల్లేశం, నివాస్, ప్రసాద్ తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడంజరిగింది.

# మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శ్రీ వీరశైవ లింగాయత్ యూత్ ఆధ్వర్యంలో పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య సభ్యుడు నాగరాజ్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వెల్లి గ్రామం లో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వీరశైవ లింగాయత్ యూత్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ముఖ్య అతిధిగా ఆర్యవైశ్య సభ్యుడు నాగరాజ్, వినాయక పూజ కార్యక్రమం లో పాల్గొని, తీర్థప్రసాదం స్వీకరించి, తదానంతరం గణనాథుని సన్నిధిలో అనేకమంది భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా నవరాత్రి పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనేకమంది భక్తులు కుల,మత భేదం లేకుండా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో రవీందర్, వీరశైవ లింగాయత్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, భక్తులు తదితరులుపాల్గొన్నారు

# అందోల్ లో విద్యా ప్రగతికి పెద్దపీట ... దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో పారిశుధ్య కార్యక్రమాల్లో మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యం చేయాలి .



## అందోల్, చౌట్కూర్ , మండలాలలోరూ.31.24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి దామోదర్ .

సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 04)సంగారెడ్డి:అందోల్ నియోజకవర్గం లో విద్యా ప్రగతి పెద్ద పీఠ వేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం ఆందోల్, చౌటకూర్ మండలాల లోని పలు అభివృద్ధి , సంక్షేమ , ప్రభుత్వ విద్యాసంస్థలలో రూ. 31.24 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడారు. రాష్ట్రంలో అందోల్ నియోజకవర్గాన్ని విజ్ఞాన భాండాగారం గా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల విద్యాసంస్థలు రానున్న మూడు సంవత్సరాల్లో దశల వారీగా పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యాసంస్థల లో కావలసిన మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తున్నామన్నారు. గురువారం అందోల్, చౌటకూర్ మండలాలలో రూ. 31.24 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ లో కోట్లతో నిర్మించనున్న కేజీబీవీ పాఠశాల భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం సుల్తాన్పూర్ లో రూ .2.56కోట్ల తో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అందుల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ రెండు కోట్లతో నిర్మించనున్న స్వాగత తోరణం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అందంలోని మహిళా నర్సింగ్ కళాశాల మహిళా పాలిటెక్నిక్ కళాశాల కేజీబీవీ విద్యాసంస్థల వద్ద లక్షలతో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ను మంత్రి ప్రారంభించారు. అందోల్ కేజీబీవీ రూ. 2.20 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పేరెంట్స్ వెయిటింగ్ హాల్ టాయిలెట్ బ్లాక్ లను మంత్రి ప్రారంభించారు. ఆందోల్ లో రూ. 5.75 కొట్టతో నిర్మించనున్న రెవెన్యూ డివిజనల్ నూతన కార్యాలయ నిర్మాణం పనులకు శంకు మంత్రి శంకుస్థాపన చేశారు . ప్రభుత్వ విద్యాసంస్థలు శానిటేషన్ కార్యక్రమాలలో మున్సిపల్ సిబ్బంది సహకారం తీసుకొని విద్యాసంస్థల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సిబ్బందికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇళ్లను మంత్రి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన వసతి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇంటి కలలు నెరవేర్చేలా ప్రభుత్వ



ప్రత్యేక దృష్టి సాధించిందని తెలిపారు.కొత్త మోడల్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతనిస్తూ, లబ్ధిదారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలతో కూడిన గృహాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్ డి ఓ పాండు స్థానిక ప్రజాప్రతినిధులు, పిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య సురేందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్ పద్మనాభరెడ్డి పెద్దపట్ల వినయ్ గౌడ్ మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచులు , మాజీ ప్రజాప్రతినిధులు అధికారులుపాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపంపిణి




సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి 4ఆగస్టు ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి సహకారంతో అందోల్ మండలం లోనీ తాలేల్మ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిని చేయడం జరిగింది. ఇందులో తాలేల్మ మాజీ సర్పంచ్ గంగాధర్, అశోక్ కుమార్ మరియు మాజీ సర్పంచ్ మంతూరి మాణిక్యం గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బగిలి మల్లన్న యం పి టీ సి సుజాత నాగభూషణం ,మ్యతారి ప్రసాద్ మజీ వార్డు సభ్యులు రాజోలు నాగరాజు గ్రామ యువజన ఉపాధ్యక్షులు సింగురీ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు

# యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం







సందేశ్ టైమ్స్:నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 04మనూర్ మండలం రాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూజ కార్యక్రమాలు చేసి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు మాట్లాడుతూ "ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. అదే విధంగా గత సంవత్సర కాలంగా రాయిపల్లి పాఠశాలలో వచ్చిన మార్పుల గురించి మరియు విద్యార్థుల అభ్యాసనంలో అభివృద్ధి గురించి వివరించారు. ఇలాంటి ఉపాధ్యాయులను ఉత్సాహపరచడానికి ఇలాంటి కార్యక్రమాలు చేశామని" తెలిపారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు గ్రామస్థాయిలో యువత చేయడం అభినందనీయం. యువత ఇలాగే అన్ని కార్యక్రమాల్లో ముందు ఉండి సహకారం అందించాలి. మా వంతు కృషి ఇక ముందు కూడా ఇలాగే చేస్తామని" తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీలమ్మ,స్రవంతి, పండరి, రాజు, యూత్ ఫర్ హ్యూమానిటీ అధ్యక్షులు జాకీర్, యూత్ సభ్యులు మరియు విద్యార్థులుపాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# రెండేళ్లలో ఎస్ఎల్బీసీ

గతంలో జరిగిన తప్పులు, లోటుపాట్లు పునరావృతం కావద్దు. పకడ్బందీగా రక్షణ చర్యలు చేపట్టి ముందుకు సాగాలి" అని నిర్దేశించారు. ఆర్మీ సహా ఆయా రంగాల్లో నిష్ణాతుల సేవలను వినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో దేశ విదేశాల్లో చేపట్టే టన్నెల్ ప్రాజెక్టులకు ఆదర్శంగా ఉండేలా ఎస్ఎల్బీసీ నిర్మాణం పూర్తి చేయాలని.. ఇదొక కేస్ స్టడీగా ఉండాలని చెప్పారు. ఇందుకు అవసరమైన అన్ని అనుమతులు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈనెల 15లోగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని సీఎసను ఆదేశించారు. అటవీ శాఖ అనుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇన్లెట్.. ఔట్లెట్.. రెండు వైపుల నుంచి పనులు చేపట్టాలని.. అందుకు అవసరమైన యంత్ర పరికరాలతోపాటు సరిపడ నిపుణులు, కార్మికులను రంగం లోకి దింపాలని సూచించారు.

## కేంద్రమంత్రుల్లో 40% మందిపై క్రిమినల్ కేసులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (సందేశం టైమ్స్) : కేంద్ర మంత్రివర్గంలోని 72 మందిలో 40శాతం మంత్రులపైనా, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 643 మంది మంత్రుల్లో 47 శాతం మంది మంత్రులపైనా క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గ సభ్యులతోపాటు దేశంలో 27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల మంత్రుల నేపథ్యాన్ని వారు సమర్పించిన అఫిడవిట్ల ద్వారా ఏడీఆర్ సకరించింది. గురువారం ఆ వివరాలను వెల్లడించింది. వీరిలో 47 శాతం మంది తనపై క్రిమినల్ కేసులు ఉన్నట్టు పేర్కొన్నారని తెలిపింది. ఏపీ అసెంబ్లీలో 25 మంది మంత్రులు ఉండగా, 22 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపింది. వారిలోనూ 14 మందిపై తీవ్రమైన కేసులు ఉన్నాయని తేల్చింది. తెలంగాణలో కూడా 15 మంది మంత్రుల్లో 11 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, వారిలో ఆరుగురిపై తీవ్రమైన క్రిమినల్ నేర ఆరోపణలు ఉన్నాయని ఏడీఆర్ వెల్లడించింది.

## ఇక్ఫాయి కళాశాల వద్ద గంజాయి కలకలం

శంకర్పల్లి, సెప్టెంబరు 4 (సందేశం టైమ్స్) రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం దొంతాన్పల్లిలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ ఫైనాన్షియల్ ఎనలిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఇక్ఫాయి) కళాశాల సమీపంలో విద్యార్థులు గంజాయి తాగుతుండడం కలకలం రేపింది. ఎనిమిది మంది విద్యార్థులను రాజేంద్రనగర్ ఎస్వోటీ, మోకిల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 300 గ్రాముల గంజాయిని, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారికి పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ అని తేలింది. వారితోపాటు హాస్టల్లో పనిచేసే ప్రొద్దుటూరుకు చెందిన రవి గైక్వాడ్కు కూడా పాజిటివ్ వచ్చింది.విద్యార్థులను లోతుగా దర్యాప్తు చేయగా మహారాజ్పేట్కు చెందిన అంబూరి వంశీ (ర్యాపిడో డ్రైవర్) తమకు గంజాయి సరఫరా చేస్తాడని వారు తెలిపారు. కొంపల్లికి చెందిన మరో గంజాయి సరఫరాదారుడు వర్షిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. విద్యార్థులతో పాటు మహారాజ్పేట్, ప్రొద్దుటూరుకు చెందిన ఇద్దరు యువకులపై ఎన్డీపీఎస సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు మోకిల సీఐ వీరబాబు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# 5 వేల కోట్లు ఇవ్వండి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4(సందేశం టైమ్స్) : తెలంగాణలో భారీ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిందని, జాతీయ విపత్తుగా పరిగణించి ఆదుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. పంట, ఆస్తి, ప్రాణనష్టం జరిగిందని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం వారు ఢిల్లీలో అమిత్ షాను ఆయన అధికారిక నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. భారీ వర్షాలతో ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉందని పేర్కొన్నారు. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైందని, వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు, పంటలు, పశువులు, మానవ ప్రాణాలు నష్టపోయాయని వివరించారు. అలాగే, గతేడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రూ. 11,713 కోట్ల సహాయం కోరినప్పటికీ.. కేంద్రం నిధులేమీ ఇవ్వలేదని, కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని గుర్తుచేశారు. దాంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని అమిత్ షా దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో గతంలో కోరిన రూ. 11,713 కోట్లతోపాటు తాజాగా ప్రాథమిక అంచనా ప్రకారం రూ. 5,018 కోట్లు కలిపి మొత్తం రూ. 16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం వనరులను సమీకరించి సహాయక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఏడు ఎన్డీఆర్ఎఫ్, 15 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని వివరించారు.

## సంతోష్రావు, పోలీసు అధికారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

వాట్సాప్లో ఐఐటీ, మెడికల్ స్టడీ మెటీరియల్ ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం 'కోటా'-2026 స్కూల్ లెవెల్ ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ డిజిటల్ స్టడీ మెటీరియల్, అసైన్మెంట్స్ సిద్ధం చేసినట్లు ఐఐటీ-జేఈఈ/నీట్ఫోరం తెలిపింది. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ఫౌండేషన్ మెటీరియల్ను వాట్సాప్ ద్వారా పొందవచ్చని వెల్లడించింది. సమాచారం కోసం ఐఐఖీఊ, కఊఈఊ అని టైపు చేసి వాట్సాప్ నం:9849016661కు మెసేజ్ చేయాలని సూచించింది.

# చీటింగ్ కేసులో రూ.2.22 కోట్ల ఆస్తులు జప్తు



విశాఖపట్నం సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): తప్పుడు పత్రాలతో రుణాలు తీసుకొని కెనరా బ్యాంకును మోసం చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విశాఖపట్నం సబ్ జోనల్ అధికారులు రూ.2.22 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. కొవ్వూరి శ్రీనివాస్, ఆడారి చంద్రకళ, దేవసాని నిర్మల కలిసి కిసాన్ క్రెడిట్ కార్డు పథకం కింద చేపల చెరువుల పేరిట కంచరపాలెంలోని కెనరా బ్యాంకులో రుణాలు పొందారు. అందుకోసం నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలు సమర్పించారు. రుణం తిరిగి చెల్లించలేదు. అధికారుల విచారణలో మోసాలు బయటపడ్డాయి. బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు దేవసాని నిర్మల, ఆడారి చంద్రకళ, కొవ్వూరి శ్రీనివాసలతో పాటు డీవీకే కుమార్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ముగ్గురికీ మొత్తం రూ.5.5 కోట్ల రుణం మంజూరు కాగా, అందులో రూ.4.57 కోట్లను డీవీకే కుమార్ తీసుకున్నట్టు గుర్తించారు. ఆయన ఆ మొత్తాలను స్నేహితులు, బంధువుల ఖాతాలకు మళ్లించారు. కొంత మొత్తంతో భార్య సునీత పేరిట స్థిరాస్తులు కొన్నారు. విచారణలో ఈ విషయాలను గుర్తించి రూ.2.22 కోట్ల ఆస్తులను జప్తు చేశారు. అందులో చరాస్తులు కూడా రూ.1.36 లక్షలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

# తుంగభద్ర డ్యామ్‌లో పియర్స్ బీటలు ఆందోళనకరం

**కొత్త గేట్ల అమరికతోపాటు, పగుళ్లకూ మరమ్మతులు చేయండి**
**పనుల్లో జాప్యాన్ని సహించేది లేదు**
**బోర్డు సమావేశంలో చైర్మన్ పాండే**



అమరావతి సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): తుంగభద్ర డ్యామ్ గేట్లను మార్చే సమయంలో బయటపడ్డ పియర్స్ బీటలపై బోర్డు చైర్మన్ ఎస్ఎన్ పాండే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సకాలంలో తుంగభద్ర గేట బిగించడం, పియర్స్ వద్ద ఏర్పడ్డ బీటలకు మరమ్మతు చేయడంపై ప్రత్యే దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గత నెలలో చైర్మన్ పాండే అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశంలో ఏపీ జల వనరుల శాఖ ఈఎన్సీ నరసింహమూర్తి, తెలంగాణ నీటిపారుదల శాఖ, తుంగభద్ర బోర్డు చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపులో చాలా బాలారిష్టాలు ఎదురయ్యాయని కాంట్రాక్టు సంస్థ వెల్లడించింది. 'నిధుల సమస్య ప్రధానంగా ఉంది. సకాలంలో బిల్లుల చెల్లింపు జరగడం లేదు. డ్యామ్ ప్రాంగణంలోనే గేట్ల బిగింపు పనులు చేపట్టడంతో అనుమతుల కోసం తీవ్ర జాప్యం జరిగింది. జిగ్స్ బిగింపునకు, గేట్ల తయారీ మెటీరియల్ రావడానికి కూడా ఆలస్యం జరిగింది. ప్రాజెక్టు ప్రాంతంలో తరచూ భారీ వర్షాలు కురవడం వల్ల కూడా గేట్ల తయారీ పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. కర్ణాటక రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఇన్‌స్పెక్టర్ నుంచి క్లియరెన్సు రావడంలోనూ తీవ్ర జాప్యం జరిగింది. గేట్ల తయారీ, అమరికకు సంబంధించిన చర్య లు చేపట్టాం. వివిధ కారణాలతో జరిగిన ఆలస్యానికి క్షమించండి' అని కాంట్రాక్టు సంస్థ బోర్డును కోరింది. దీనిపై స్పందించిన బోర్డు చైర్మన్... 'ఇప్పుడు క్షమాపణలు కోరడం కాదు... భవిష్యత్తులో తుంగభద్ర ప్రాజెక్టు గేట్లను నిర్దేశిత సమయంలో బిగించేందుకు కృషి చేయండి. పాత గేట్లను తొలగించి కొత్త గేట్లను నిర్ణీత సమయంలో బిగించండి' అని నిర్మాణ సంస్థను ఆదేశించారు. తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపునకు సంబంధించిన నిధులను విడుదల చేయించే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలని ఆయన కోరారు. పనిచేయని చెయిన్‌లను కూడా మార్చేయాలని సూచించారు. 15 రోజులకోసారి గేట్ల మార్పిడి, కొత్త గేట్ల బిగింపు సమాచారాన్ని తనకు తెలియజేయాలని, పనుల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గేట్ల అమరికలో జాప్యాన్ని సహించేది లేదని చైర్మన్ తెలిపారు.

# నాణ్యత లేని నాడు నేడు పనులు



**పాఠశాల శ్లాబ్ పెచ్చులు పడి నలుగురు విద్యార్థులకు గాయాలు**

%ఆలూరు రూరల్, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్)::గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన 'నాడు-నేడు' పనుల నాణ్యతలో డొల్లతనం విద్యార్థులకు శాపంగా మారింది. పాఠశాల తరగతి గదిలో పైకప్పు పెచ్చులూడిపడి నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. కర్నూలు జిల్లా ఆలూరు పట్టణంలోని 4వ వార్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. కొంత కాలంగా పాఠశాల పైకప్పు ప్రమాదకరంగా మారింది. ఈ క్రమంలో మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులు భోజనం కోసం పాఠశాల ఆరుబయటకు వచ్చారు. ఆ సమయంలో నాలుగో తరగతి గదిలో కూర్చున్న నిత్య, జయశ్రీ, చరణ్, విష్ణేషలపై పెచ్చులూడి పడటంతో వారి తలలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే వారిని ఉపాధ్యాయులు ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భోజనం సమయంలో మిగిలిన పిల్లలంతా బయట ఉ ండడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. కాగా, పాఠశాలలో గత వైసీపీ ప్రభుత్వంలో నాడు-నేడు పనులు చేపట్టారు. ఆ పనుల్లో నాణ్యత లేమి కారణంగానే ఇలా పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడి విద్యార్థులు గాయపడ్డారని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. నాడు-నేడు పనుల్లో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు విలేకరులకు తెలిపారు.

# టేకాఫ్ అవుతుండగా ఎయిర్ ఇండియా విమానాన్ని ఢీకొట్టిన పక్షి




సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): గన్నవరం ఎయిర్ పోర్టులో బెంగుళూరు వెళ్లే ఎయిర్ ఇండియా విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. రన్ వేపై టేకాఫ్ అవుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన ఓ పక్షి బలంగా విమానాన్ని ఢీ కొట్టింది. పక్షి ఢీకొనటంతో పైలెట్ సడన్ ఎయిర్ బ్రేక్ వేశాడు. ఆ వెంటనే విమానాన్ని వెనక్కు తీసుకువచ్చాడు. పార్కింగ్ లాంజ్ ప్రాంతంలోకి విమానాన్ని తీసుకువచ్చి ఆపాడు. ఆ వెంటనే ఎయిర్ ఇండియా టెక్నికల్ టీమ్‌తో పాటు విమానాశ్రయ అధికారులు విమానంలో తనిఖీలు నిర్వహించారు. తృటిలో పెద్ద ప్రమాదం తప్పడంతో విమానంలోని ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారుమరోవైపు ఎయిర్ ఇండియా 60 ఏళ్లు పైబడిన వారికి టికెట్ ధరపై రాయితీ ప్రకటించింది. అంతర్జాతీయ సర్వీసుల్లో టికెట్ మూల ధరపై 10 శాతం వరకు, దేశీయ సర్వీసుల్లో 25 శాతం వరకు రాయితీ ఇస్తామని వెల్లడించింది. ఎకనామీ, బిజినెస్ క్లాస్ సహా అన్ని రకాల టికెట్లపై ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపింది. ఈ రాయితీ పొందాలంటే.. ఎయిర్ ఇండియా వెబ్‌సైట్ లేదా యాప్‌లో టికెట్ బుకింగ్ సమయంలో 'కన్‌సెషన్ టైప్' దగ్గర సీనియర్ సిటిజన్ కోటాను తప్పనిసరిగా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రాయితీతోపాటు సాధారణం కంటే 10 కిలోల వరకు అదనపు లగేజీని సీనియర్ సిటిజన్లు తీసుకెళ్లే అవకాశాన్ని కూడా ఎయిర్ ఇండియా కల్పిస్తోంది.

# ఇంకా అజ్ఞాతంలోనే డీటీ మణిదీప్



రాజమహేంద్రవరం సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): ఇటీవల హైదరాబాద్‌లో పట్టుబడిన డ్రగ్స్ ముఠా.. రేవ్ పార్టీల నిర్వహణలో కీలకవ్యక్తిగా వ్యవహరించిన రాజమహేంద్రవరం డిప్యూటీ తహశీల్దార్ మణిదీప్ ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నట్టు తెలుస్తోంది. ధవళేశ్వరంలోని పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏవో కార్యాలయంలో ఆయన డిప్యుటేషన్‌ను అధికారులు రద్దు చేశారు. వాస్తవానికి మణిదీప్ పోస్టు ఏజెన్సీ వీఆర్‌పురం యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరిధిలో ఉంది. ధవళేశ్వరంలో డిప్యుటేషన్‌ను రద్దు చేసినా, ఆయన ఇంత వరకూ వీఆర్‌పురంలో విధుల్లోనూ చేరలేదు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు 78 మంది



అమరావతి సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): రాష్ట్రవ్యాప్తంగా 78 మందిని ఉత్తమ ఉ పాధ్యాయులుగా పాఠశాల విద్యాశాఖ గుర్తించింది. రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికైన టీచర్ల జాబితాలను విడుదల చేసింది. రాష్ట్ర అవార్డులకు ఎంపికైన టీచర్లను శుక్రవారం విజయవాడలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొనేందుకు రిలీవ్ చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు ఆదేశాలు జారీచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తమ టీచర్లకు అవార్డులు అందజేస్తారు. ఉత్తమ టీచర్లకు మెడల్, ప్రశంసా పత్రం, రూ.20వేల నగదు అందజేస్తారు.

# తాడేపల్లిగూడెం మార్కెట్‌కు కర్నూలు ఉల్లి



తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మార్కెట్‌కు రెండు లారీల్లో కర్నూలు ఉల్లి వచ్చింది. వీటిలో నాణ్యత తక్కువగా ఉన్న ఉల్లిని క్వింటా రూ.800కు, నాణ్యమైన ఉల్లిని రూ.1300కు కొనుగోలు చేశారు. వీటిలో మూడు టన్నులను మార్క్‌ఫెడ్ ద్వారా కిలో రూ.8.50 చొప్పున కొనుగోలు చేశారు. కర్నూలు ఉల్లి నాణ్యత లేకపోవడంతో కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రావడం లేదు. దీంతో రీజనల్, జిల్లాస్థాయి అధికారులు వ్యాపారులతో చర్చలు జరిపారు. ఉల్లిని కొనుగోలు చేసి, కర్నూలు రైతులను ఆదుకోవాలని వ్యాపారులకు చెప్పారు.

# నవంబర్ 4నుంచి మారనున్న డెల్టా ఎక్స్‌ప్రెస్ వేళలు



సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): రేపల్లె-వికారాబాద్ మార్గంలో నడిచే డెల్టా ఎక్స్‌ప్రెస్ (17626) వేళలు నవంబరు 4నుంచి మారనున్నాయి. ప్రస్తుతం రేపల్లె నుంచి ప్రతిరోజూ రాత్రి 10.40గంటలకు బయల్దేరి సికింద్రాబాద్‌కు తర్వాతి రోజు ఉదయం 7.20గంటలకు చేరుకుంటోంది. కాగా, నవంబరు 4నుంచి వేళల్లో మార్పు కారణంగా ఈ రైలు సికింద్రాబాద్‌కు 45 నిమిషాలు ముందే(ఉదయం 6.35గంటలకు) రానుంది.అలాగే, వికారాబాద్‌కు ప్రస్తుతం చేరుకునే సమయం (9.40) కాగా, 20నిమిషాల ముందుగానే(9.20గంటలకు) రానుంది. రైల్వే శాఖ నిర్ణయంతో డెల్టా ప్రాంతం నుంచి నగరానికి వచ్చేవారికి ప్రయాణ సమయం ఆదా కానుందని ప్రయాణికుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# పల్లెలకు పైసలొచ్చాయ్... ఇక పండగే పండగ..

## - పంచాయతీల ఖాతాలకు రూ 70.04 కోట్లు జమ
## - ఎట్టకేలకు నిధులు విడుదల చేసిన ఆర్థిక సంఘం
## - నిధుల విడుదలతో పంచాయతీల పాలక వర్గాల హర్షం



సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్):పంచాయతీలకు ఎట్టకేలకు నిధుల మోక్షం లభించింది. ఎనిమిది నెలల అనంతరం పంచాయతీల వారీగా వాటి బ్యాంకు ఖాతాలకు 15వ ఆర్థిక సంఘం రూ. 70.04 కోట్ల నిధులు జమ చేసే ప్రక్రియను ప్రభుత్వం బుధవారం ప్రారంభించింది. రెండు మూడు రోజుల్లో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లా ల్లోని పంచాయ తీలకు నిధులు జమ అవు తాయని పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు తెలిపారు.గ్రామ పంచాయతీలకు 2024-25 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులను జనవరిలోనే కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. అయితే ప్రభుత్వం ఈ నిధులను పంచాయతీలకు విడుదల చేయకుండా తన ఖాతాలోనే ఉంచుకుంది. పంచాయతీల సర్పంచ్‌లు ఉద్యమ బాట పట్టిన నేపథ్యంలో నిధులను విడుదల చేసింది. పంచాయతీలకు అన్‌టైడ్ గ్రాంటు కింద రూ 28.21 కోట్లు, టైడ్ గ్రాంటు కింద 41.82 కోట్లు విడుదలయ్యాయి. ఈ మొత్తాన్ని జనాభా ప్రాతిపదికన పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తున్నారు. మొదటి విడతలో కొన్ని పంచాయతీలకు ఉన్న బకాయిలను కూడా ఆర్థిక సంఘం విడుదల చేసింది.నిధులు విడుదలతో పంచాయతీలకు ఊరట కనీసం బ్లీచింగ్ కూడా కొనలేని స్థితిలో పంచాయతీలు కొట్టిమిట్టాడుతున్న సమయంలో ఆర్థిక సంఘం నిధుల విడుదల ఊరట నిచ్చింది. మొత్తం నిధుల్లో 60 శాతం టైడ్ నిధులుగా, 40 శాతం అన్‌టైడ్ నిధులుగా విడుదలయ్యాయి. టైడ్ నిధులను ఓడీఎఫ్ నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తాగు నీటి సరఫరా, రహదారుల నిర్మాణం వంటి పనులకు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఈ నిధులను నిబంధనల మేరకు ఖర్చు చేయాలి. ఇందుకు సంబంధించిన లెక్కలు పక్కాగా ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో సూచించింది. ఆర్థిక సంఘం నిధులు విడుదలైన ప్రతిసారీ పంచాయతీల విద్యుత్ బకాయిలకు కొంత మొత్తాన్ని చెల్లించాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది.%అదే తరహాలో ఇప్పుడు అన్‌టైడ్ గ్రాంటుగా విడుదల చేసిన రూ.28.21 కోట్లలో పది శాతం విద్యుత్ బకాయిలకు కచ్చితంగా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరో పది శాతం నిధులను ఎల్ఈడీ వీధి దీపాల నిర్వహణకు, 20 శాతం నిధులను కాంట్రాక్ట్‌సిబ్బంది వేతనాలకు, కంప్యూటర్ల కొనుగోలు, స్టేషనరీ ఇతర సామగ్రి కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. అలాగే పాఠశాల భవనా మరమ్మత్తులు, తాగునీటి వసతి, ఆట స్థలాల అభివృద్ధి వంటి పనులకు ఈ నిధులను ఖర్చు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. నిధులు విడుదలతో పంచాయతీల పాలక వర్గాలు హర్షంఎనిమిది నెలల తర్వాత నిధులు విడుదల కావడంతో పంచాయతీల పాలక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిధుల విడుదలతో గ్రామాల్లో సమస్య లు తీరే అవకాశం ఏర్పడిందని పేర్కొంటున్నాయి. ఈ నిధులతో పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని చెబు తున్నాయి. కాగా, పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారుడు, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజ నేయులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పంచాయ తీలను బలోపేతం చేస్తోందన్నారు. నిధులు విడుదల చేయడం పట్ల అయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐ లవ్ యూ'తో భారీగా లాగేస్తున్న సైబర్ నేరగాళ్లు



సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్):విజయవాడ: విజయవాడకు చెందిన ఓ అబ్బాయికి ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ అమ్మాయి పరిచయమైంది. ఒకరి వీడియోలకు ఒకరు లైక్లు కొట్టుకున్నారు.. కన్ను కొట్టే ఎమోజీలు వంపుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాలోనే అబ్బాయికి అమ్మాయి ఐ లవ్ యూ అని మెసేజ్ పెట్టింది. దీనికి అబ్బాయి ఐ లవ్ యూ టూ అని మెసేజ్ పంపాడు. మర్నాడు అబ్బాయి ఫోన్ నంబరుకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. ఇన్‌స్టాలో పరిచయమైన అమ్మాయికి ఐ లవ్ యూ అని చెప్తావా? ఈ విషయం ఆమె భర్తకు తెలిసి ఫోన్ పగలు కొట్టేశాడని చెప్పాడు. తామంతా మైలవరం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నామని.. అక్కడికి రావాలని బెదిరించాడు. ఈ మాటలకు బెదిరిపోయిన అబ్బాయి ఏం చెప్తే అది చేస్తానని ఏడ్చాశాడు. దీన్ని ఒక అవకాశంగా మార్చుకున్న ఆవతలి వ్యక్తి ముందుగా రూ. మూడు వేలు ఫోన్ పే చేయించుకున్నాడు. తర్వాత కాసేపటికి మరో రూ.8 వేలు జమ చేయించుకున్నాడు. కొద్దిరో జుల క్రితం జరిగిన ఘటన ఇది. ఇన్‌స్టాలో సైబర్ నేరగాళ్లు ఫేక్ ప్రొఫైల్తో ఐ లవ్ యూ చెప్పి రూ.11 వేలను లాగేశారు. ఒక నేరంపై ప్రజలకు అవగాహన వచ్చిందని తెలిసిన తర్వాత ఈ మోసంలోకి కొత్త రకం ట్రెండును దింపుతున్నారు. ఇప్పటి వరకు డిజిటల్ అరెస్టులతో ప్రజలను భయపెట్టిన ఈ నేరగాళ్లు కొత్త ప్రయోగాలు చేస్తున్నారు.

## గురవాం యువకుడిపై పీడీ యాక్ట్

రాజాం రూరల్, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్):రాజాం మండలం గురవాం గ్రామానికి చెందిన కుప్పిలి నవీన్‌ను నివారణ నిర్భంధ చట్టం (పీడీ యాక్ట్) కింద నిర్బంధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్ అంబేడ్కర్ జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం ఆమోదించింది. కుప్పిలి నవీన్ ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తూ చిన్న చిన్న విషయాలకే గొడవలకు దిగుతూ... హాని కలిగించడం, శారీరక దాడులకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడుతున్న విషయమై రాజాం టౌన్ సి.ఐ. అశోక్‌కుమార్... కలెక్టర్, ఎస్పీలకు నివేదించారు. సంఘ విద్రోహక శక్తిగా ప్రజల మనసుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాడని, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాడని కలెక్టర్‌కు నివేదించారు. దీంతో స్పందించిన కలెక్టర్ అంబేడ్కర్ కుప్పిలి నవీన్ వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. నవీన్‌పై హత్యాయత్నం కేసులో సాక్షులు ఉన్నప్పటికీ భయంతో ముందుకు రావడం లేదని అధికార యంత్రాంగం ప్రభుత్వానికి నివేదించారు. దీంతో ప్రివెన్సివ్ ఆఫ్ డేంజరస్ యాక్టవిటీస్ యాక్ట్ 1986 ప్రకారం ప్రభుత్వం నవీన్‌ను గూండాగా గుర్తించింది. ఈ చట్టం కింద నవీన్‌ను నిర్బంధించడానికి తగు కారణాలున్నాయని అడ్వైజరీ బోర్డు ఏకగ్రీవంగా ఆమోదిందించింది. పౌర చట్టాలు, నవీన్ నేరపూరిత కార్యకలాపాలను అరికట్టలేకపోయామని ప్రభుత్వం సంతృప్తి చెంది పీడీ యాక్ట్‌కు అనుమతించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన



సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్):నందంపూడి అమ్మవారి తోట అంగన్‌వాడీ కేంద్రం నందు అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలపై పిల్లల తల్లిదం డ్రులకు బుధవారం అవగాహన కల్పించారు. ఐదేళ్ల లోపు పిల్లలకు టిబి రాకుం డా బిసిజి, పోలియో రాకుండా ఒపివి, కామెర్లకి హెచ్ఇపిబి, నీళ్ల విరోచ నాలకు పెంట వ్యాక్సిన్, పొంగుకి మీసిల్స్ వ్యాక్సిన్, న్యూమో నియాకి పిసివి, కోరింత దగ్గు, ధనుర్వా తానికి డిపిటి వ్యాక్సిన్లు ఉపయోగపడతాయని సిహెచ్ఓ బి.అప్పా రావు అవగాహన కల్పించారు. ఆగస్టులో ఆల్బెండ్ జోల్ మాత్రలు అందరూ వేయించు కున్నారని ఆయన తెలిపారు. అంబా జీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచవరం-1 సచివాల యంలో సంబంధించి యూఐపి మీజిల్స్ లైవ్ మీద సమయం వేశారా లేదా అని పరిశీలించారు. మాచ వరం-3లో జి.అగ్రహారం, గంగలకుర్రు సచి వాల యాలలో పిహెచ్ఎన్(ఎం) భూలక్ష్మి పాల్గొని కార్య క్రమాలు నిర్వహించారు.

## కారుణ్య నియామకం కోసం కన్న తండ్రి హత్య

కోడుమూరు రూరల్, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): తండ్రి చనిపోతే కారుణ్య నియామకం వస్తుందన్న దురాశతో.. కన్నతండ్రినే అతి కిరాతకంగా హతమార్చాడో సుపుత్రుడు!. కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో ఈ దారుణం చోటుచేసుకుంది. కోడుమూరు మండలం పులకుర్తికి చెందిన రామాచారి కొడుకు వీరసాయి డిగ్రీ వరకు చదివి కర్నూలులో ఓ ఫార్మసీ షాపులో పనిచేస్తున్నాడు. అతడికి ప్రభుత్వ ఉద్యోగం చేయాలని కోరిక. కొన్ని నెలల క్రితం తన తండ్రితో పాటు పని చేసే ఓ డ్రైవర్ విధుల్లో ఉండగా గుండెపోటుతో చనిపోగా కారుణ్య నియామకం కింద అతడి కొడుక్కి ఉద్యోగం వచ్చింది. దీంతో.. తండ్రి చనిపోతే తనకూ ఉద్యోగం వస్తుందన్న ఆలోచన వీరసాయి మనసులో బలంగా నాటుకుపోయింది. ఈ క్రమంలో వీరసాయి భార్య సుప్రియ నెల రోజుల క్రితం రెండో కాన్పు నిమిత్తం పుట్టింటికి వెళ్లింది.

## టీబీ వ్యాధి లక్షణాలపై అవగాహన



-మండపేట (కోనసీమ) : సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): టీబీ ముక్తా భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండపేట మండలం అర్తమూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద టిబీ వ్యాధి లక్షణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ద్వారపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శారా వెస్లీ మాట్లాడుతూ టీవీ వ్యాధి లక్షణాలు, వాటి నివారణ, ప్రాథమిక దశలోనే నివారించే మార్గం, తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీ రెడ్డి,వల్లూరి కాశీ విశ్వనాథం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు పడాల రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, కార్యదర్శి అనిల్, సిహెచ్ఓ విజయ్ కుమారి, హెచ్ వి, ఎస్.టి ఎల్.ఎస్, ఎమ్.ఎల్ హెచ్.పిలు, ఆశాలు, 104 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిజె సౌండ్స్ తో యువకుడి మృతి



కంటోన్మెంట్ : సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్):విజయనగరంలో బొబ్బాదిపేటకు చెందిన బొబ్బాది హరీష్ (22) డిజె సౌండ్స్ కారణంగా మృతి చెందాడు. రాత్రి వినాయక ఊరేగింపు సందర్భంగా మృతుడు హరీష్ డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. వెంటనే జిల్లా సర్వజన ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. డిగ్రీ పూర్తి చేసిన హరీష్ క్యాంపస్ సెలక్షన్ లో ఒక ప్రైవేట్ కంపెనీకి ఎంపికయ్యాడు. అప్పటి వరకు ఉత్సాహంగా గడిపిన హరీష్ ఇక లేడన్న సమాచారంతో బొబ్బాధిపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. డిజె సౌండ్స్ ను నిషేధించకపోవడం వల్ల ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని డిజె సౌండ్స్ ను నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు.

# శోభాయాత్రకు ఏర్పాట్లు..

# 30 వేల మందితో బందోబస్తు

**- మార్గాన్ని పరిశీలించిన కమిషనర్లు, కలెక్టర్**
**%- 30 వేల మందితో బందోబస్తు: ఆనంద్**
**- అమిత్ షా హాజరు: డాక్టర్ రావినూతల**



హైదరాబాద్ సిటీ సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. ఉత్సవ సమితి ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు.నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి.మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్‌టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. ట్రయిలర్/టస్కర్ల అద్దె రూ.33 వేలు కాగా.. హెచ్‌జీవీ, ఎంజీవీ, ఎల్‌జీవీ వాహనాలకు రూ.1000 నుంచి రూ.4500గా నిర్ణయించారు. ఇంధనం, డ్రైవర్, క్లీనర్ల బత్తా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీమీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు.

# నిన్ను.. నీ కుటుంబాన్ని చంపేస్తాం



%అగర్తల, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్):తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కుమారుడు ప్రతీక్ దేవ్ వర్మ తనని, తన కుటుంబసభ్యులను చంపేస్తానని బెదిరించాడని ఆరోపిస్తూ త్రిపురకు చెందిన ఓ ఎమ్మెల్యే పోలీసులను ఆశ్రయించారు. త్రిపుర మోథ పార్టీ ఎమ్మెల్యే ఫిలిప్ కుమార్ రియాంగ్ ఈ ఫిర్యాదు చేశారు. రియాంగ్ ఫిర్యాదు ప్రకారం.. ఎమ్మెల్యే ఫిలిప్ కుమార్ రియాంగ్ తన కుటుంబసభ్యులతో ఓ చర్చిలో ఉండగా ప్రతీక్ వర్మ సహా నలుగురు యువకులు అందులో జోక్యం చేసుకున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని రియాంగ్ కోర గా దూషణలకు దిగి, బెదిరింపులకు పాల్పడ్డారు. రియాంగ్ గొంతు కోసి చంపేస్తామని, 400–500 మంది బీజేపీ కార్యకర్తలను తీసుకొచ్చి రియాంగ్‌బీ అతని కుటుంబసభ్యులను చంపేస్తామని బెదిరించారు. దీంతో రియాంగ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా... ప్రతీక్, ఇతర నిందితులురాత్రి పోలీసులకు లొంగిపోయారు. ఆ వెంటనే వారికి బెయిల్ మంజూరైంది.

# భర్త, కుమార్తె దారుణ హత్య

**ప్రియుడితో కలిసి మహిళ ఘాతుకం.. 2 నెలల క్రితం భర్తను**
**చంపి అనారోగ్యంతో మృతిగా ప్రచారం**
**ఈ నెల 2న కుమార్తె హత్య**
**కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు**
**వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నారనే దారుణాలు**
**భూపాలపల్లి జిల్లాలో వెలుగులోకి ఘటనలు**



కృష్ణకాలనీ, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్):తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తోందని ప్రియుడితో కలిసి కన్న కూతురినే గొంతు నులిమి హత్య చేసింది ఓ మహిళ. రెండు నెలల క్రితం భర్తను కూడా ఇదే తరహాలో హత్య చేసి, అనారోగ్యం కారణంగానే అతడు మృతి చెందాడని నమ్మించింది. ఈ ఘటనలు భూపాలపల్లి జిల్లాలో ఒకేసారి వెలుగులోకి వచ్చాయి. ఆగస్టు 28న భూపాలపల్లి జిల్లాలో లభ్యమైన యువతి మృతదేహం విషయంలో పోలీసులు జరిపిన విచారణలో ఈ విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే విలేకరులకు వివరాలు వెల్లడించారు. చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల కుమారస్వామి మొదటి భార్య మృతి చెందగా 24ఏళ్ల క్రితం మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన కవితను రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు. చిన్న కుమార్తె హన్సిక పెళ్లి చేసుకొని ఇంట్లోం చి వెళ్లిపోగా పెద్ద కుమార్తె వర్షిణితో కుమారస్వామి, కవిత వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఐదేళ్ల క్రితం కుమారస్వామి పక్షవాతం బారిన పడి మంచానికి పరిమితమయ్యాడు. ఈ క్రమంలో కవితకు అదే గ్రామానికి చెందిన అవివాహితుడైన జంజర్ల రాజ్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు తరచూ కలుసుకోవడాన్ని గమనించిన భర్త కుమారస్వామి భార్యను నిలదీశాడు. దీంతో కవిత అతడిని అంతమొందించేందుకు ప్రియుడు రాజ్‌కుమార్‌తో కలిసి ప్లాన్ వేసిం ది. జూన్ 25న కుమార్తె ఇంట్లో లేని సమయంలో కుమారస్వామిని కవిత కాళ్లు పట్టుకోగా రాజ్‌కుమార్ గొంతు నులిమాడు.దీన్ని కవిత సాధారణ మృతిగా చిత్రీకరించింది. అయితే తల్లి కవిత ప్రవర్తనను గమనిస్తూ వస్తున్న వర్షిణికి ఆమెపై అనుమానం వచ్చిం ది. తండ్రి అనారోగ్యంతో ఉన్నా ఆకస్మికంగా ఎలా మృతి చెందాడని కొన్ని రోజుల తర్వాత ప్రశ్నించింది. రాజ్‌కుమార్ ఇంటికి వస్తుండటంపైనా తల్లిని నిలదీసింది. దీంతో కవిత ఆమెను కూడా కడతేర్చాలని ప్రియుడితో కలిసి పథకం రచించింది. ఆగస్టు 2న అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న వర్షిణిని ఇద్దరు గొంతు నులిమి హత్య చేశారు. మృతదేహాన్ని గోనె సంచిలో వేసి ఒడితల గ్రామ శివారులో ప్రభుత్వ ఆస్పత్రి వెనుక చెట్ల పొదల్లో పడేశారు. ఆ తర్వాత తన కుమార్తె కనిపించడం లేదని కవిత చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ఆగస్టు 25న రాజ్‌కుమార్ తిరిగి శవాన్ని సంచిలో వేసుకొని బైక్‌పై తీసుకెళ్లి కాటారం జాతీయ రహదారి సమీపంలో పడేశాడు. శవంపై పసుపు, కుంకుమ చల్లి చుట్టూ ఇనుప మేకులు కొట్టాడు. క్షుద్ర పూజ లు చేసి ఎవరో నరబలి ఇచ్చారని చిత్రీకరించే యత్నం చేశాడు. పోలీసులు శవం దగ్గర ఆధార్‌కార్డు ఆధారంగా తల్లి కవితకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న ఆమె తన బిడ్డను ఎవరో చంపేశారంటూ గుండెలు బాదుకుంటూ పోలీసులను పక్కదోవ పట్టించింది. పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపట్టగా తల్లే కూతురిని ప్రియుడితో కలిసి హత్య చేసిందని తేలింది. కవిత, రాజ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. రెండు హత్యలు తామే చేసినట్టు వారు అంగీకరించారు.

# దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో

# వందశాతం విద్యుద్దీకరణ

South Central Railway

సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో విద్యుద్దీకరణ పనులు వందశాతం పూర్తి చేశామని జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ తెలిపారు. నిర్వహించిన జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో కాజీపేట-బల్లార్షా, కాజీపేట-విజయవాడ( విజయవాడ-గూడూరు ట్రిప్లింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామన్నారు. రైల్వే ప్రయాణికుల భద్రత చర్యల్లో భాగంగా 78 స్టేషన్‌లలో సీసీటీవీలను ఏర్పాటు చేశామని వివరించారు. %మరో 453 స్టేషన్‌లకు ప్రతిపాదనలు రూపొందించినట్టు తెలిపారు. అమృత్‌భారత్ స్టేషన్‌లో భాగంగా 119 స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్టు వివరించారు. రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, కొత్త రైళ్లను ప్రవేశపెట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, డీకే అరుణ రైల్వే అధికారులకు సూచించారు.

# గోమ్టినగర్-మహబూబ్‌నగర్

# మధ్య 12 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్: సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): పండగల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం గోమ్టినగర్–మహబూబ్‌నగర్–గోమ్టినగర్ మధ్య 12 ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 28 నుంచి నవంబరు 2వరకు ప్రతి సోమవారం గోమ్టినగర్–మహబూబ్‌నగర్ (05314) మధ్య 6 ప్రత్యేక రైళు,, ఈనెల 29 నుంచి నవంబరు 3 వరకు ప్రతి ఆదివారం మహబూబ్‌నగర్–గోమ్టినగర్ (05313) మధ్య 6 ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్టు తెలిపారు. %ఈ రైళ్లు వచ్చి వెళ్లేప్పుడు బారబంకి, బుర్హ్వాల్, గొండ బస్తీ, గోరక్‌పూర్, దోరియాసదర్, భట్నీ, మౌ, ఔన్‌రిహర్, వారణాసి, మీర్జాపూర్, ప్రయాగ్‌రాజ్, మణిక్‌పూర్, సత్నా, కట్నీ, జబల్‌పూర్, బాలఘాట్, గోండియా, బల్హార్షా, సిర్పూర్‌కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, కాజీపేట, మల్కాజ్‌గిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల స్టేషన్‌లలో ఆగుతాయని పేర్కొన్నారు.

# 15న ఇంజనీర్లకు అభినందన సభ



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): ఈనెల 15న జాతీయ ఇంజనీర్ల దినోత్సవం (మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి) సందర్భంగా హైదరాబాద్‌లోని జలసౌధలో ఇటీవలే పదోన్నతులు పొందిన ఇంజనీర్లకు అభినందన సభ నిర్వహించనున్నారు. మూడు దశాబ్దాల విరామం తర్వాత అన్ని స్థాయిల్లోని అధికారులకు పదోన్నతి కల్పించారు. ఈనెల 1 వరకు అన్ని దశల్లో పదోన్నతి పొందినవారికి పోస్టింగులు ఇచ్చారు. దీంతో 360మందికిపైగా అధికారులకు ప్రయోజనం కలిగింది.శాఖలో సర్వీసు వివాదం జోన్ 5, జోన్ 6 మధ్య ఉండేది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల సర్వీసు వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. న్యాయస్థానం నుంచి అనుకూల తీర్పు వెలువడటంతో వెంటనేశాఖ పదోన్నతుల కమిటీ వేసి పదోన్నతుల ప్రక్రియను చేపట్టారు. ఈ నేపథ్యంలో పదోన్నతులు పొందిన ఇంజనీర్లను అభినందించేందుకు నిర్వహించే కార్యక్రమంలో సీఎం, మంత్రి పాల్గొని వారికి దిశానిర్దేశం చేయనున్నారు.

# ఫుడ్ పాయిజన్ ఘటనలపై

# ఏం చర్యలు తీసుకున్నారు ?: హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (సందేశం టైమ్స్): గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై వివరణ ఇవ్వడంతోపాటు వాటిని నివారించేందుకు ఏయే చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలకు సంబంధించి 2023 నాటి ప్రజాప్రయోజన వ్యాజ్యంలో చిక్కుడు ప్రభాకర్ అనే న్యాయవాది మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఈ మధ్యంతర పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విషాహార ఘటనలపై చర్యలు తీసుకున్నామని, టాస్క్‌ఫోర్స్ కమిటీ, విద్యాసంస్థ స్థాయి ఆహారభద్రతా కమిటీలు వేశామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అవేవీ అమలు కావడం లేదని న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ ఈ సందర్భంగా ధర్మాసనానికి తెలియజేశారు. ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదిస్తూ.. ప్రభుత్వ గురుకులాల్లో 3 లక్షలకు పైగా విద్యార్థులు ఆహారం తీసుకుంటున్నారని.. అరుదుగా ఎక్కడో ఓ ఘటన జరుగుతోందని.. వెంటనే సిబ్బంది, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ దశలో జోక్యం చేసుకున్న చీఫ్ జస్టిస్ ఏకే సింగ్.. విద్యార్థులు, హాస్టళ్లు పరిశుభ్రంగా ఉండేలా క్లీనింగ్ పనులు ఎవరు చేస్తారని ప్రశ్నించగా.. దానికి ప్రత్యేకంగా సిబ్బంది ఉంటారని ఏఏజీ బదులిచ్చారు.




# క్రీడావార్తలు




## కోహ్లీ పాస్.. లండన్‌లో టెస్ట్‌కు అనుమతి ఇవ్వడంపై ఫ్యాన్స్ ఆగ్రహం..



టీమిండియా స్టార్ ప్లేయర్స్ రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ దాదాపు నాలుగు నెలల విరామం తర్వాత తిరిగి మైదానంలో అడుగుపెట్టబోతున్నారు. వీరిద్దరూ ఇప్పటికే టీ-20, టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు ప్రకటించిన సంగతి తెలిసిందే. వీరు ఇకపై టీమిండియా తరఫున వన్డేలు మాత్రమే ఆడబోతున్నారు. అక్టోబర్‌లో టీమిండియా ఆస్ట్రేలియాలో పర్యటించబోతోంది. టీ-20 సిరీస్‌తో పాటు వన్డే సిరీస్ కూడా ఆడనుంది. ఈ వన్డే సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పాల్గొనబోతున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లందరికీ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ లో బీసీసీఐ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహిస్తోంది ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా తదితరులు ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరై పాసయ్యారు. అయితే లండన్‌లో ఉంటున్న కోహ్లీ మాత్రం ఈ పరీక్ష కోసం భారత్‌కు రాలేదు. కోహ్లీ చాలా కాలంగా కుటుంబంతో కలిసి లండన్‌లోనే నివసిస్తున్న సంగతి తెలిసిందే %ఈ నేపథ్యంలో లండన్‌లోనే కోహ్లీకి ఫిట్‌నెస్ టెస్ట్‌కు హాజరయ్యేందుకు బీసీసీఐ అనుమతినిచ్చిందట. దీంతో కోహ్లీ లండన్‌లోనే ఆ టెస్ట్‌కు హాజరై తన ఫిట్‌నెస్ టెస్ట్‌లో పాసయ్యాడు. కోహ్లీకి ప్రత్యేకంగా ఇలాంటి అనుమతిని ఇవ్వడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి . చాలా రోజుల పాటు మైదానానికి దూరంగా ఉన్న కోహ్లీకి ఎవరికీ ఇవ్వని ప్రత్యేక అనుమతి ఎందుకని అభిమానులు ప్రశ్నిస్తున్నారు. భారత్‌కు రాకుండానే కోహ్లీ అట్నుంచి అటే ఆస్ట్రేలియా పయనం కాబోతున్నాడు.

## జొకో జోరు యూఎస్ ఓపెన్




న్యూయార్క్: 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉన్న సెర్బియా యోధుడు నొవాక్ జొకోవిచ్, మహిళల డిఫెండింగ్ చాంప్ అరియానా సబలెంక యూఎస్ ఓపెన్ సెమీస్‌కు దూసుకెళ్లారు. గతేడాది రన్నరప్, లోకల్ స్టార్ టేలర్ ఫ్రిట్జ్‌తో ముఖాముఖి పోరులో ఏడో సీడ్ జొకో తన రికార్డును 11-0తో మరింతగా మెరుగుపర్చుకొన్నాడు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో జొకో 6-3, 7-5, 3-6, 6-4తో నాలుగో సీడ్ ఫ్రిట్జ్‌పై సునాయాసంగా గెలిచాడు. ఈ క్రమంలో 53వసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్ చేరిన నొవాక్.. అమెరికా లెజెండ్ క్రిస్ ఎవర్ట్ 52సార్లు సెమీస్ చేరిన రికార్డును బద్దలుకొట్టాడు. సెమీస్‌లో అల్కారజ్‌తో జొకో అమీతుమీ తేల్చుకోనున్నాడు. తొలి సెట్‌లో నొవాక్ అలవోకగా నెగ్గినా.. రెండో సెట్‌లో ఫ్రిట్జ్ నుంచి పోటీ ఎదురైంది. అయితే, 5-5 వద్ద తనదైన దూకుడు ప్రదర్శించిన నొవాక్ సెట్‌ను సొంతం చేసుకొని 2-0 ఆధిక్యంలోకి వెళ్లాడు. కానీ, మూడో సెట్‌లో ఫ్రిట్జ్ పోరాడి గెలిచినా.. ఆ తర్వాతి సెట్‌లో జొకో జోరు ముందు నిలవలేక పోయాడు. 2003లో చివరిసారి అమెరికా ఆటగాడు ఆండీ రాడిక్ న్యూయార్క్‌లో టైటిల్ నెగ్గాడు. ఈసారి ఫ్రిట్జ్ ఆ లోటు తీరుస్తాడనుకొంటే.. జొకో అడ్డుపడ్డాడు. కాగా, టాప్‌సీడ్ సబలెంకకు క్వార్టర్స్‌లో వాకోవర్ లభించింది. ప్రత్యర్థి మార్కెటా వొండ్రుసొవా (చెక్) ప్రాక్టీస్ చేస్తుండగా మోకాలికి గాయమైంది. దీంతో ఆమె బరిలోకి దిగలేక పోయింది. శుక్రవారం జరిగే సెమీసలో గతేడాది ఫైనలిస్ట్ పెగులతో స బలెంక తలపడనుంది. భాంబ్రి తొలిసారి..: యుకీ భాంబ్రి కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌కు చేరుకొన్నాడు. డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో భాంబ్రి-మైకేల్ వీనజ్ (న్యూజిలాండ్) జంట 6-4, 6-4తో జర్మనీకి చెందిన కెవిన్ క్రవీట్జ్-టిమ్ ప్యూట్జ్‌పై గెలిచింది.

## బెంగాల్‌పై పుణెరి గెలుపు



ప్రొ కబడ్డీ లీగ్-12 తొలి అంచెలో భాగంగా బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 45-36 స్కోరుతో బెంగాల్ వారియర్స్‌ను ఓడించింది. ఆట ప్రారంభం నుంచి పల్టన్ ఆటగాళ్లు దూకుడుగా ఆడి వారియర్స్‌పై ఒత్తిడి పెంచారు. ప్రథమార్ధం 26-22 స్కోరుతో ముగిసింది. ద్వితీయార్ధంలో పుంజుకునేందుకు యత్నించిన బెంగాల్ వారియర్స్‌ను పుణెరి డిఫెండర్లు నిలువరించారు. వారియర్స్ కెప్టెన్, స్టార్ రైడర్ దేవంక్ పలుమార్లు ప్రత్యర్థి డిఫెండర్లకు చిక్కడంతో మ్యాచ్‌పై పట్టు కోల్పోయారు. పుణెరి జట్టులో అస్లాం ఇనాందార్, ఆదిత్య షిండే చెరో 11 పాయింట్లు సాధించారు. హరియాణా స్టీలర్స్-యు ముంబా జట్ల మ్యాచ్ 36-36తో టైగా ముగిసింది. అయితే షూటౌట్‌లో హరియాణా విజయం సాధించింది.

## ఇకపై మరింత బాధ్యతగా ఉంటాం



న్యూఢిల్లీ: బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో గత జూన్ నాలుగున జరిగిన తొక్కిసలాటపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఎట్టకేలకు స్పందించాడు. 'అది.. మా ఫ్రాంచైజీ చరిత్రలో ఓ సంతోషకరమైన ఘట్టం కావాల్సింది. కానీ విషాదంగా మారింది. ఆ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన మా అభిమానుల గురించి ఆలోచిస్తున్నా. వారి గురించి ప్రార్థిస్తున్నా. ఇకపై జాగ్రత్తగా, బాధ్యతగా, గౌరవంగా ముందుకు సాగుతాం' అని కోహ్లీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సీజన్ ఐపీఎల్ టైటిల్‌ను ఆర్‌సీబీ గెలుచుకున్న సందర్భంగా చిన్నస్వామి స్టేడియంలో ఏర్పాటు చేసిన విజయోత్సవంలో తొక్కిసలాట జరిగి 11 మంది క్రికెట్ ఫ్యాన్స్ మరణించగా, మరో 71 మంది గాయపడ్డారు.

## నిఖత్‌పై అందరి దృష్టి



లివర్‌పూల్ (ఇంగ్లండ్): ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్ గురువారం ఇక్కడ ఆరంభం కానున్నాయి. ప్రపంచ బాక్సింగ్ కొత్త పాలక మండలి..'వరల్డ్ బాక్సింగ్' ఆధ్వర్యంలో తొలిసారి ఈ పోటీలు జరగనున్నాయి. ఈ చాంపియన్‌షిప్స్‌ను పురుషులు, మహిళల విభాగాలలో కలిపి ఒకేసారి నిర్వహిస్తుండడం విశేషం. ఇక..భారత్‌కు సంబంధించిన తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బోర్గొహైన్‌పై అందరి దృష్టి నిలిచింది. రెండుసార్లు ప్రపంచ చాంపియన్ నిఖత్ వరుసగా మూడో వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో మూడు వేర్వేరు బరువు విభాగాలలో తలపడుతుండడం గమనార్హం. 2022లో 52కి. విభాగంలో విశ్వవిజేతగా నిలిచిన నిఖత్.. 2023లో 50కి. కేటగిరీలో టైటిల్ దక్కించుకుంది. ఇక ఈసారి 51 కి. విభాగంలో తలపడుతోంది. మారిన బరువు విభాగంలో నిఖత్ ఎలా రాణిస్తుందన్నది ఆసక్తికరం. పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రౌండ్‌లోనే ఓటమి చవిచూసిన జరీన్.. ఏడాది తర్వాత అంతర్జాతీయ పోటీల బరిలో దిగుతోంది. పారిస్ క్రీడల తర్వాత నిఖత్‌తోపాటు లవ్లీనా ఒక దేశవాళీ ఈవెంట్‌లో మాత్రమే పాల్గొన్నారు. ఇద్దరికీ తొలి రౌండ్లలో కఠిన ప్రత్యర్థులు ఎదురు కానున్నారు. 65 దేశాల నుంచి 550మంది బాక్సర్లు ఈ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో తలపడుతున్నారు. భారత్ నుంచి పురుషుల, మహిళల విభాగాల్లో చెరి పదేసి మంది బాక్సర్లు పోటీపడుతున్నారు.

## మన్‌దీప్ గోల్‌తో గట్టెక్కింది



రాజ్‌గిర్ (బిహార్): ఆట ముగిసేందుకు మరో ఎనిమిది నిమిషాలే ఉంది. స్కోరు చూస్తే భారత్ 1-2తో కొరియాతో సూపర్ ఫోర్ తొలి మ్యాచ్‌లో వెనుకంజలో ఉంది. దాంతో ఆసియా కప్ హాకీ టోర్నీలో ఆతిథ్య భారత్‌కు తొలి పరాజయం తప్పదేమో అనిపించింది. కానీ ఈ దశలో ఫార్వర్డ్ మన్‌దీప్ సింగ్ మాయ చేశాడు. లెఫ్ట్ ఫ్లాంక్ నుంచి హర్మన్‌ప్రీత్ అందించిన రివర్స్ పాస్‌ను సుఖ్‌జీత్ సింగ్..మన్‌దీప వైపు కొట్టాడు. బంతిని అందుకున్న మన్‌దీప నలుగురు కొరియా డిఫెండర్లను బోల్తాకొట్టిస్తూ గోల్‌పోస్టలోకి పంపాడు. అంతే..స్కోరు 2-2తో సమం. భారత ఫ్యాన్స్‌లో ఆనందం. సూపర్-4లో భాగంగా కొరియాతో బుధవారం జరిగిన మ్యాచ్‌ను భారత్ డ్రా చేసింది. దాంతో టోర్నమెంట్‌లో అపజయమెరుగని రికార్డును ఆతిథ్య జట్టు కొనసాగించింది. ఎనిమిదో నిమిషంలోనే హార్దిక్ సింగ్ గోల్ చేసి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. యాంగ్ జిహున్ (12) గోల్‌తో స్కోరు సమం చేసిన కొరియా..కొద్ది సేపటికే కిమ్ (14) సాధించిన గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లింది. డ్రా దరిమిలా రెండు జట్లు చెరో పాయింట్ దక్కించుకున్నాయి. మరో సూపర్ ఫోర్ పోరులో మలేసియా 2-0తో చైనాను చిత్తు చేసింది. ఇక గురువారం జరిగే సూపర్-4 రెండో మ్యాచ్‌లో మలేసియాను భారత్ ఢీకొంటుంది.

## రోహిత్ గిల్ అండ్ కోకు బ్రాంకో టెస్ట్ లేనట్టే



న్యూఢిల్లీ: భారత జట్టు ఆటగాళ్లకు బీసీసీఐ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్సీ (సీవోఈ)లో ఫిట్‌నెస్ టెస్ట్‌లు నిర్వహిస్తూంటుంది.. ఇది రొటీన్‌గానే జరిగేదే అయినా.. సరికొత్తగా 'బ్రాంకో టెస్ట్‌ను ప్రవేశపెడుతున్నారని కొద్ది రోజుల క్రితం వచ్చిన వార్త కారణంగా అందరి దృష్టినీ ఆకర్షించింది. రగ్బీ ఆటగాళ్లకు నిర్వహించే ఈ కఠిన పరీక్షను రోహిత్ శర్మను బయటకు పంపేందుకే ప్రవేశపెడుతున్నారంటూ విమర్శలు కూడా వినవచ్చాయి. తాజా సీజన్ నేపథ్యంలో రోహిత్, శుభ్‌మన్ గిల్, బుమ్రా సహా మరికొందరు కాంట్రాక్ట్ ప్లేయర్లు సీవోఈలో ఫిట్‌నెస్ పరీక్షకు హాజరయ్యారు. అయితే, వీరెవరికీ బ్రాంకో టెస్ట్ నిర్వహించలేదని తెలుస్తోంది. ఈ నూతన టెస్ట్‌ను ఇంకా ఫిట్‌నెస్ పరీక్షల్లో భాగం చేయలేదట. అందుకే పాతపద్ధతిలో యో-యో టెస్ట్ ద్వారానే ఫిట్‌నెసను పరీక్షించిందట. పైగా బోర్డు కూడా బ్రాంకో టెస్ట్‌ను ప్రవేశపెడుతున్నట్టు అధికారికంగా కూడా ప్రకటించలేదు.

# బిజినెస్



## సూచీలకు లాభాల జోష్.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

జీఎస్టీ సంస్కరణలు దేశీయ సూచీలకు మంచి బూస్టింగ్ ఇస్తున్నాయి. గత వారం నష్టాలను చవిచూసిన సూచీలు ఈ వారం లాభాల్లో చలిస్తున్నాయి. జీఎస్టీ నూతన సంస్కరణలు మదుపర్లలో విశ్వాసాన్ని కలిగించడంతో సూచీలు భారీగా లాభపడుతున్నాయి. జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు దేశ అభివృద్ధికి సహకరిస్తాయని విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో కొనసాగుతున్నాయి బుధవారం ముగింపు (80, 567)తో పోల్చుకుంటే గురువారం ఉదయం భారీ లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. గురువారం ఉదయం దాదాపు 900 పాయింట్ల లాభాంతో సెన్సెక్స్ ప్రారంభమైంది. దాదాపు అన్ని రంగాలు లాభాలను ఆర్జిస్తున్నాయి. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 457 పాయింట్ల లాభంతో 81, 024 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 138 పాయింట్ల లాభంతో 24, 853 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో ఎమ్ అండ్ ఎమ్, బజాజ్ ఫైనాన్స్, బ్రిటానియా, కోల్గేట్, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాల్లో




ఉన్నాయి. పేటీఎమ్, కల్యాణ్ జువెల్లర్స్, పిరామిల్ ఫార్మా, కోఫోర్జ్ లిమిటెడ్, సెయిల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 152 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 175 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.09గా ఉంది.

## రికార్డు స్థాయికి బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




%దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 4న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 06, 980కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 060కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 07, 130కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 06, 980కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 98, 060కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## వృద్ధి ఉద్యోగాల కల్పనకు ఊతం




ప్రభుత్వం బుధవారం ప్రకటించిన జీఎస్‌టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధికి, ఉపాధికల్పనకు ఊతం ఇచ్చేలా ఉన్నాయి. ఒక పక్క భౌగోళిక, రాజకీయ పరిస్థితుల ప్రభావంతో దేశీయ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సవాలును ఎదుర్కొంటోంది. మరోపక్క అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటు ఎగుమతుల రంగానికి తీరని కాటుగా పరిణమించింది. గత కొద్ది కాలంగా ఎగుమతుల రంగం భారీ తిరోగమనంలో ఉంది. సుంకాల ప్రభావం వల్ల రాబోయే కాలంలో ఎగుమతులు భారీగా పడిపోవచ్చునన్న భయాలు కూడా సర్వత్రా నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య దేశీయ వినియోగాన్ని గణనీయంగా పెంచుతుందని, తద్వారా ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేస్తుందని విశ్లేషకులంటున్నారు. దీనికి తోడు దేశంలో పండుగల సీజన్ ప్రారంభమవుతోంది. ఈ సీజన్‌లో వస్తు సేవల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావడానికి ఈ చర్య దోహదపడుతుందన్నది వారి అభిప్రాయం. దేశంలో జీఎసటీ ప్రవేశపెట్టిన తర్వాత తొలి భారీ ప్రక్షాళన ఇదే. ఈ చర్యల ఫలితంగా ప్రభుత్వం పన్నుల రూపేణ ఆదాయాన్ని నష్ట పోయినా, దేశీయ వినియోగం భారీగా పెరిగి ఆర్థిక వ్యవస్థ సుంకాల పోటు నుంచి చాలా వరకు బయట పడుతుందని ఆర్థిక నిపుణుల అంచనా. దీంతో ఇప్పటి వరకు నీరసించిన ప్రైవేటు పెట్టుబడులు సైతం ఊపందుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదే జరిగితే జీడీపీ వృద్ధి రేటుకూ ఢోకా ఉండదని అంచనా. ఇప్పటివరకు ఉన్న శ్లాబ్‌లను రెండు శ్లాబ్‌లకు కుదించడం ద్వారా సగటు మనిషి వినియోగించే అనేక వస్తువులు 5 శ్లాబ్‌లోకి జారుకుని సగటు జీవికి ఉపశమనం కలుగుతుంది. దీన్ని దేవీ నవరాత్రులు, దీపావళి ముందు ప్రభుత్వం ప్రకటించిన బొనాంజాగా నిపుణులు, పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ఈ సంస్కరణలు సగటు జీవిపైనే కాకుండా రైతాంగం, చిన్న వ్యాపారులపై కూడా భారాన్ని గణనీయంగా తగ్గిస్తాయన్నది వారి అభిప్రాయం. ఇది సగటు జీవికి అసలైన పండుగ అని ప్రభుత్వాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. పురోగామి చర్య : ఎంట్రీ లెవల్ టూ వీలర్లు, కార్లపై విధించే జీఎసటీని 28 శాతం నుంచి 18 శాతానికి కుదించడంపై ఆటోమొబైల్ పరిశ్రమ హర్షం వ్యక్తం చేసింది. 'జీఎసటీ రేట్లను హేతుబద్ధం చేయాలని మేము ఎప్పటి నుంచో కోరుతున్నాం. ప్రభుత్వం ఎట్టకేలకు మా మొర ఆలకించింది' అని మెర్సిడెజ్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని ఆయన సరైన సమయంలో తీసుకున్న పురోగామి చర్యగా అభివర్ణించారు. ఈ చర్య తప్పకుండా దేశంలో కార్ల డిమాండ్‌ను పెంచుతుందన్నారు. అన్ని రకాల ఆటోమొబైల్ విడి భాగాలను 28 శాతం జీఎసటీ నుంచి 18 శాతం జీఎసటీ శ్లాబులోకి మార్చడంపై ఆ కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే ఆటోమోటివ్ కంపోనెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఏసీఎంఏ) ప్రశంసించింది. ఎప్పటి నుంచో అడుగుతున్న తమ ఈ కోరికను ప్రభుత్వం ఇన్నాళ్లకు మన్నించిందని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ విన్నీ మెహతా తెలిపారు. ఎగుమతిదారుల హర్షం: ఇక నుంచి వారం రోజుల్లోనే జీఎసటీ రిఫండ్స్ ప్రక్రియ పూర్తి కానుంది. ఇది ఎగుమతిదారుల నిధుల కొరత సమస్యనూ తీరుస్తుందని భారత ఎగుమతి సంఘాల సమాఖ్య (ఫియో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.1,000 వరకు ఉన్న జీఎసటీ రిఫండ్‌లను అనుమతించడం ఇ-కామర్స్ ఎగుమతిదారులకు పెద్ద ఊరట అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి దోహదం: జీఎసటీ రేట్ల తగ్గింపు వస్తు, సేవల వినియోగం భారీగా పెరగడంతోపాటు

## సెన్సెక్స్ 410 పాయింట్లు అప్



ముంబై: స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ట్రేడింగ్‌లో మధ్యాహ్నం వరకు లాభనష్టాల మధ్య ఊగిసలాడినప్పటికీ, ఆఖరి గంటలో భారీగా పుంజుకున్నాయి. దాంతో సెన్సెక్స్ 409.83 పాయింట్ల వృద్ధితో 80,567.71 వద్ద, నిఫ్టీ 135.45 పాయింట్ల పెరుగుదలతో 24,715.05 వద్ద ముగిశాయి. జీఎసటీ మండలి సమావేశంలో తీసుకోబోయే నిర్ణయాలపై ఆశాభావంతోపాటు మెటల్ షేర్లలో ర్యాలీ ఇందుకు దోహదపడ్డాయి. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 21 రాణించాయి. టాటా స్టీల్ షేరు 5.90 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.90్న శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.63్న ఎగబాకాయి. రంగాలవారీ సూచీల్లో మెటల్ 3.08 శాతం పుంజుకోగా.. కమోడిటీస్, హెల్త్‌కేర్ ఒక శాతానికి పైగా పెరిగాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మరో రూ.1,666.46 కోట్ల నికర అమ్మకాలకు పాల్పడగా.. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు నికరంగా రూ.2,495.33 కోట్ల కొనుగోళ్లు జరిపారు. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి ఆల్‌టైం కనిష్ఠ స్థాయి నుంచి కాస్త కోలుకుంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు పెరిగి రూ.88.06 వద్ద ముగిసింది.

## బంగారం రూ.1.07 లక్షలు



పసిడి సరికొత్త జీవనకాల పతాక స్థాయికి ఎగబాకింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర మరో రూ.1,000 పెరిగి రూ.1,07,070కి చేరింది. 99.5్న స్వచ్ఛత గల బంగారం రేటు కూడా అదే స్థాయిలో ఎగబాకి రూ.1,06,200కి చేరుకుంది. కిలో వెండి మాత్రం ఎలాంటి మార్పు లేకుండా రూ.1,26,100 పలికింది. బంగారం ధరలు పెరగడం వరుసగా ఇది ఎనిమిదో రోజు. గడిచిన 8 రోజుల్లో తులం బంగారం రూ.6,900 పెరిగింది. అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ ఈ నెలలో ప్రామాణిక వడ్డీరేట్లను మరో 0.25్న తగ్గించవచ్చన్న అంచనాలతోపాటు అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య అనిశ్చితులు బంగారం, వెండి ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర రేటు తొలిసారిగా 3,600 డాలర్ల మైలురాయిని దాటింది. ఒకదశలో 3,622 డాలర్ల వద్ద ఆల్‌టైం ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. సిల్వర్ 41.35 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. అంతర్జాతీయంగా వీటి ధరలు ముున్ముందు మరింత ఎగబాకవచ్చని బులియన్ నిపుణులు భావిస్తున్నారు.

## మారుతి కొత్త కారు విక్టోరిస్




న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద కార్ల విక్రయ కంపెనీ మారుతి సుజుకీ ఇండియా తన స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్ (ఎన్‌యూవీ) పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించింది. ఈ విభాగంలో బ్రెజ్జా, ఫ్రాంక్స్, జిమ్నీ, గ్రాండ్ విటారా వంటి మోడళ్లను విక్రయిస్తున్న కంపెనీ.. విక్టోరిస్ పేరుతో మరో కాంపాక్ట్ ఎస్‌యూవీని బుధవారం ఆవిష్కరించింది. హ్యుండయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్, టయోటా హైరైడర్, టాటా కర్వ్, స్కోడా కుషాక్, ఫోక్స్‌వేగన్ టైగున్‌కు పోటీగా ఈ కారును మార్కెట్లోకి ప్రవేశపెడుతోంది. 1.5 లీటర్ పెట్రోల్, సీఎన్‌జీ, హైబ్రిడ్ ఇంజన్ ఆప్షన్లతో కూడిన ఈ కారును అరెనా షోరూమ్స్ ద్వారా విక్రయించనున్నట్లు కంపెనీ తెలిపింది. మొత్తం ఆరు వేరియంట్లు, పది రంగుల్లో లభించనున్న ఈ కారులో మారుతి పలు ఆధునిక ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. రూ.11,000తో బుకింగ్ సౌకర్యాన్ని ప్రారంభించిన కంపెనీ.. కారు ధరను త్వరలోనే ప్రకటించనుంది. దీని ప్రారంభ ధర రూ.9.75 లక్షల స్థాయిలో ఉండవచ్చని అంచనా. భద్రతకు సంబంధించి ఈ కారుకు 5-స్టార్ భారత్ ఎన్‌క్యాప సేఫ్టీ రేటింగ్ లభించినట్లు సంస్థ తెలిపింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006